మాజీ ఎమ్మెల్యే, రైతులను
బేషరతుగా విడుదల చేయాలి

విలేకరులతో మాట్లాడుతున్న బీఆర్ఎస్ మైనారిటీ నాయకులు అబ్దుల్ వాహబ్

కొడంగల్, నవంబర్ 14: మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డితో పాటు, అరెస్ట్ చేసిన రైతులను బేషరతుగా విడుదల చేయాలని బీఆర్ఎస్ మైనారిటీ నాయకుడు అబ్దుల్ వాహబ్ డిమాండ్ చేశారు. గురువారం బొంరాస్‌పేట మండలంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తాతల, ముత్తాతల కాలం నుంచి వ్యసాయంపై ఆధారపడి జీవిస్తున్న రైతులు ఉన్నారని, ఒక్కసారిగా భూమిని ప్రభుత్వానికి అప్పజెప్పాలంటే ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఫార్మా కంపెనీలు ఏర్పాటు చేస్తే 40 కిలోమీటర్ల దూరం కాలుష్య వాతావరణం అలుముకొని ఉంటుందని, దాంతో ప్రజా జీవనానికి ముప్పు వాటిల్లనున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. జడ్చర్ల ప్రాంతంలోని ఫార్మా కంపెనీతో కాలుష్యం ఏర్పడుతుందని, కాలుష్యాన్ని అరికట్టకపోతే కంపెనీ కాల్చివేస్తామని అక్కడి స్థానిక ఎమ్మెల్యే అన్నాడని, ఓ ఎమ్మెల్యేగా ఉండి తన ప్రాంత ప్రజలను కాపాడుకునేందుకు ఆయన అంతగా ఆలోచిస్తుంటే ఈ ప్రాంత ఎమ్మెల్యేతో పాటు సీఎంగా ఉన్న రేవంత్‌రెడ్డి కాలుష్యాన్ని అంటగట్టే ప్రయత్నం చేయడం చాలా బాధాకరమన్నారు. ఈ ప్రాంత ప్రజలపై అంతగా ప్రేమ, అభివృద్ధి చేయాలనే ఆలోచన ఉంటే కాలుష్యరహిత కంపెనీలను ఏర్పాటు చేయాలన్నారు. ప్రజా సంక్షేమానికి పాటుపడే ప్రభుత్వం, ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తుంటే ప్రతిపక్ష పార్టీ నాయకుడిగా మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి రైతులకు అండగా నిలిచి భరోసాను కల్పించడంలో తప్పేముందన్నారు. మాజీ ఎమ్మెల్యేను అరెస్టు చేయడం రాజకీయ కుట్రేనని, బీఆర్ఎస్‌లో రైతులు ఉండరా.. రైతులు చేసిన ఘటనను బీఆర్ఎస్‌పై రుద్దడం భావ్యం కాదన్నారు. కార్యక్రమంలో సలాం, ఖాజామైనొద్దీన్, నిరంజన్, రామకృష్ణ, రవికుమార్, హాజీ పాల్గొన్నారు.

గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలి

సమావేశంలో మాట్లాడుతున్న గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేశ్‌రెడ్డి

వికారాబాద్, నవంబర్ 14 : గ్రంథాలయాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ రాజేశ్‌రెడ్డి తెలిపారు. గురువారం జిల్లా కేంద్ర గ్రంథాలయంలో నిర్వహించిన గ్రంథాలయ వారోత్సవాల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రంథాలయాలు దేవాలయాలతో సమానమన్నారు. గ్రంథాలయంలో మరిన్ని సౌకర్యాల ఏర్పాటుకు కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో గ్రంథాలయ కార్యదర్శి సురేశ్‌బాబు, గ్రంథాలయ సిబ్బంది లక్ష్మప్ప తదితరులు ఉన్నారు.

విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలు పెంచాలి



విద్యార్థులతో మాట్లాడుతున్న ఎంఈవో నర్సింగ్ రావు

పెద్దేముల్, నవంబర్ 14 : ఉపాధ్యాయులు విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలు పెంచే విధంగా కృషి చేయాలని మండల ఎంఈవో నర్సింగ్ రావు అన్నారు. గురువారం మండల పరిధిలోని ఆత్కూర్ ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. అదే విధంగా విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంఈవో నర్సింగ్ రావు మాట్లాడుతూ డిసెంబర్ నాలుగున జరుగనున్న జాతీయ సాధన సర్వే (ఎన్ఏఎస్)-2024 పరీక్షలకు మూడో తరగతి విద్యార్థులను, ఇతర విద్యార్థులను సంసిద్ధులు చేయాలని ఆదేశించారు. మధ్యాహ్నం భోజనంలో నాణ్యతా ప్రమాణాలను పాటించాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు ప్రియాంక, విద్యార్థులు ఉన్నారు.

కుటుంబ సర్వేను సక్రమంగా నిర్వహించాలి

పీరంపల్లిలో సమగ్ర సర్వేను పరిశీలిస్తున్న ఎంపీడీవో రామకృష్ణ

కులకచర్ల, నవంబర్ 14 : కుటుంబ సర్వేను సక్రమంగా నిర్వహించాలని ఎంపీడీవో రామకృష్ణ తెలిపారు. గురువారం మండల పరిధిలోని పీరంపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న సర్వేను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కుటుంబ సమగ్ర సర్వేకు ప్రజలు అందరూ అందుబాటులో ఉండి వివరాలను అందించాలన్నారు. మండలంలో 13038 కుటుంబాలు ఉండగా 3286 కుటుంబాల సర్వే పూర్తి చేసినట్లు తెలిపారు. చౌడాపూర్ మండలంలో 8186 కుటుంబాలు ఉండగా 2678 కుటుంబాల సర్వేను పూర్తి చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్‌అసిస్టెంట్ వెంకటయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పెండింగ్‌లో ఉన్న భూ సమస్యలు పరిష్కరించాలి

కులకచర్ల, నవంబర్ 14 : చౌడాపూర్ మండల డిప్యూటీ తహసీల్దార్‌గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన వెంకటేశ్‌చారిని పలువురు సన్మానించారు. చౌడాపూర్ మండలంలో పెండింగ్‌లో ఉన్న భూసమస్యలను పరిష్కరించాలని వారు కోరారు. మండలంలో అధికారులకు అన్ని విధాలుగా సహకరిస్తామన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ ప్రభులు, కాంగ్రెస్ పార్టీ చౌడాపూర్ మండల అధ్యక్షుడు ఎల్చటి అశోక్‌కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ సలీమ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాము, నాయకులు నీల్యానాయక్, నరేశ్, వినయ్, మణికంఠ, సాయి, రాజు, శరత్, మధురెడ్డి, రాజారత్నం, ప్రభు, గాంగ్యానాయక్ పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లు పారదర్శకంగా ఉండాలి

దోమ: మోత్కూర్‌లో వరి ధాన్యం తేమను పరిశీలిస్తున్న డీఆర్‌డీవో శ్రీనివాస్

కులకచర్ల, నవంబర్ 14 : ధాన్యం కొనుగోలులో రైతులు ఇబ్బందులు పడకుండా చూడాలని డీఆర్డీవో శ్రీనివాస్ అన్నారు. గురువారం మండల పరిధిలోని సాల్వీడ్ గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న ధాన్యం కొనుగోలును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు పారదర్శకంగా ఉండాలన్నారు. కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను ఎప్పటికప్పుడు ట్యాబ్‌లో నమోదు చేయాలని సూచించారు. కార్యక్రమంలో డీపీఎం రామ్మూర్తి, ఏపీఎం శోభ, సెర్ప్ సిబ్బంది పాల్గొన్నారు.

దోమ: మండల పరిధిలోని ఐకేపీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న మోత్కూర్, అయినాపూర్, పాలేపల్లి, బొంపల్లి, కిష్టాపూర్, బ్రాహ్మణపల్లి, కొండాయపల్లి తదితర వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను గురువారం డీఆర్డీవో శ్రీనివాస్ పరిశీలించి నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టోకెన్‌ల ఆధారంగా ధాన్యం కొనుగోలు చేసి మిల్లులకు పంపి రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయాలని అన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో మహేశ్ బాబు, ఏవో ప్రభాకర్‌రావు, ఏపీఎం సురేశ్, సీసీలు, మహిళా సంఘాల సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

ధారూరు: ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలని మండల వ్యవసాయ అధి కారి సూర్యప్రకాశ్ అన్నారు. గురువారం ఆయన బాధ్యతలు స్వీకరించారు. అనంతరం మండల పరిధిలోని గట్టేపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి పరిశీలించారు. అలాగే నాగసముందర్ గ్రామ సమీపంలోని సాయిబాబా జిన్నింగ్ మిల్ పత్తి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి కేంద్రంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండాచూడాలని సీసీఐ అధికారులకు సూచించారు. పత్తి తేమ శాతాన్ని పరిశీలించారు.పత్తి కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని హరిదాస్‌పల్లి పీఏసీఎస్ సీఈవో రవికుమార్‌కు సూచించారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి సంజూ రాథోడ్, సంతోష్ కుమార్ రైతులు ఉన్నారు.

కొనసాగుతున్న మెథడిస్ట్ జాతర

జాతర ప్రాంగణంలో ప్రసంగిస్తున్న బిషప్ డాక్టర్ డానియేల్

ధారూరు, నవంబరు 14: మెథడిస్టు క్రిస్టియన్ జాతరకు మూడో రోజు గురువారం భక్తుల సంఖ్య పెరిగింది. జాతర ప్రాంగణంలో వెలిసి వివిధ రకాల దుకాణాలు, శిల్ప వద్ద భక్తులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. జాతర ప్రాంగణంలోని పరిసరాలను ధారూరు ఎంపీడీవో నర్సింహులు, తహసీల్దార్ షాజిదాబేగం, ఎంపీవో షఫీఉల్లాతో కలిసి పరిశీలించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. జాతర ఏర్పాట్లను వికారాబాద్ డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి పర్యవేక్షించారు.

ఘనంగా బాలల దినోత్సవం..

పెద్దేముల్ : బండపల్లి ప్రాథమిక పాఠశాలలో,,

కొడంగల్: హుస్సేన్‌పూర్ పాఠశాలలో ..

తాండూరు రూరల్, నవంబర్ 14: విద్యార్థులు బాగా చదువుకొని, భవిష్యత్తును బంగారు బాటగా మార్చుకోవాలని తాండూరు మున్సిపల్ చైర్‌పర్సన్ స్వప్న అన్నారు. బుధవారం తాండూరు మండలం, చెన్‌గేష్‌పూర్ గ్రామ పరిధిలోని మహాత్మాగాంధీ జ్యోతి బాపూలే (బాలికల) స్కూల్‌లో బాలల దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని తెలిపారు. ప్రిన్సిపాల్ శివగీత మాట్లాడుతూ గురుకుల విద్యార్థినులు ఆట, పాటలతోపాటు విద్యలో బాగా రాణిస్తున్నారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఉన్నారు.

పెద్దేముల్: నెహ్రూ పుట్టిన రోజు సందర్భంగా మండల పరిధిలోని బండపల్లి ప్రాథమిక పాఠశాలలో బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఒక్కరోజు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలను బోధించారు. అదే విధంగా విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్, ఇతర సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్ఎం జ్యోతి, ఉపాధ్యాయుడు ఆంజనేయులు పాల్గొన్నారు.

కొడంగల్: మున్సిపల్ పరిధిలోని జీసీపీఎస్, మండలంలోని హుస్సేన్‌పూర్ పాఠశాలలో నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. హుస్సేన్‌పూర్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో హుస్సేన్‌పూర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు క్రాంతికుమార్, ఉపాధ్యాయురాలు సంధ్య, జీసీపీఎస్ పాఠశాలలో ఉపాధ్యాయులు అబ్దుల్ పాల్గొన్నారు.

కులకచర్ల: కులకచర్ల మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో గురువారం బాలికల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జైపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. కార్యక్రమంలో పాఠశాల కమిటీ చైర్మన్ గాదె లక్ష్మి మహిపాల్, సీనియర్ ఉపాధ్యాయులు చందర్, సంధ్య, భక్తవత్సల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మర్పల్లి: మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో బాలల దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రిన్సిపాల్ ప్రమీల మాట్లాడుతూ భారత తొలి ప్రధాని పండిత్ జవహర్‌లాల్ నెహ్రూ గొప్ప తనాన్ని, బాలల దినోత్సవ ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు చేసిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

బంట్వారం/ కోట్‌పల్లి: జడ్పీహెచ్ఎస్ కోట్‌పల్లిలో ఎంఈవో చంద్రప్ప విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ, ప్రతి విద్యార్థి తనకున్న ప్రతిభను వెల్లడించాలన్నారు. విద్యతో పాటు తమకు నచ్చిన రంగాలలో చురుకుగా పాల్గొనాలని, దీంతో విద్యార్థి దశ నుంచే మంచి అనుభవం వస్తుం దన్నారు. నేటి బాలలే రేపటి పౌరులన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

కులకచర్ల: బాలికల ఉన్నత పాఠశాలలో..

తాండూరురూరల్: మహాత్మాగాంధీ జ్యోతిబాపూలే బాలికల పాఠశాలలో..

రైలు కింద పడి వ్యక్తి మృతి

వికారాబాద్, నవంబర్ 14 : రైలు కింద పడి ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన వికారాబాద్ రైల్వే పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం జరిగింది. రైల్వే ఎస్సై శంకరయ్య కథనం ప్రకారం.. వికారాబాద్ రైల్వే స్టేషన్ సమీపంలో రైలు పట్టాలపై కేఎం నెం. 110/3-5 వద్ద గుర్తు తెలియని పురుషుడి (30) మృత దేహం లభించింది. అతను చూడటానికి ఈశాన్య రాష్ట్రాలకు చెందిన వ్యక్తిగా కనబడుతున్నారన్నారు. ఆ వ్యక్తి వద్ద చిరునామాకు సంబంధించి ఎటువంటి ఆధారాలు లేవన్నారు. ఈ ఘటనపై రైల్వే పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృత దేహం వికారాబాద్ ప్రభుత్వ దవా ఖాన మార్చురీలో భద్రపరిచినట్లు తెలి పారు. ఆచూకీ తెలిసిన వారు జీఆర్‌పీ వికారా బాద్ పోలీస్‌వారిని 9440477099, 846 6938351 లలో సంప్రదించాలన్నారు.

రోడ్డు ప్రమాదంలో..

కొడంగల్, నవంబర్ 14: రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన ఘటన బుధవారం రాత్రి మండలంలోని పెద్దనందిగా గ్రామంలో జరిగింది. ఎస్ఐ సత్యనారాయణ కథనం ప్రకారం..బుధవారం పని నిమిత్తం కొడంగల్‌కు వచ్చిన ఆశప్ప, తిరుగు ప్రయాణంలో భాగంగా పెద్దనంది గ్రామానికి నడుచుకుంటూ వెళుతున్న క్రమంలో అతివేగంగా వస్తున్న టిప్పర్ ఢీ కొట్టినట్లు తెలిపారు. మృతుడి భార్య యశోద ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు పేర్కొన్నారు.

చికిత్స పొందుతూ మహిళ ..

తాండూరు రూరల్, నవంబరు 14 మహిళ చికిత్స పొందుతూ మహిళ మృతి చెం దినట్లు తాండూరు మండలం, కరణ్‌కోట ఎస్సై విఠల్‌రెడ్డి తెలిపారు. కరణ్‌కోట గ్రామానికి చెందిన లక్ష్మి(45) అనా రోగ్యంతో బాధ పడుతుండడంతో అదే గ్రామానికి చెందిన ఆఫ్రీన్ జిల్లా దవాఖానలో చేర్పించింది. చికిత్స పొందుతూ గురువారం చనిపోయింది. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై తెలిపారు.

దరఖాస్తులు ఆహ్వానం

వికారాబాద్, నవంబర్ 14: ప్రభుత్వ జూనియర్ కళాశాల మర్పల్లిలో ఖాళీగా ఉన్న ఉర్దూ పోస్ట్‌లో గెస్ట్ ఫ్యాకల్టీ నియామకం కొరకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి ఎన్. శంకర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉర్దూ సబ్జెక్టు లో 50 శాతం మార్కులతో పోస్టు గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన వారు దరఖాస్తు చేసుకోవచ్చు అన్నారు. దరఖాస్తులు జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కార్యాలయం, అనంత గిరి రోడ్డు లోగల బాలుర జిల్లా పరిషత్ పాఠశాల ప్రాంగణంలో గల కార్యాలయంలో.. కార్యాలయం పని దినాలలో ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 4 గంటలవరకు అందచేయాలన్నారు. దరఖాస్తు చేసుకోవడానికి ఈనెల 19 చివరి తేదీ అన్నారు. అభ్యర్థి ఎంపిక పోస్టుగ్రాడ్యుయేషన్ లో సాధించిన మెరిట్ ఆధారంగా జరుగుతుందని తెలిపారు.

బైక్ పై నుంచి పడి యువకుడు..

బంట్వారం,నవంబర్ 14: బైక్ స్కిడ్ అయి ఓ యువకుడు మృతి చెందిన ఘటన బంట్వారం పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం జరిగింది. ఎస్ఐ శ్రీశైలం కథనం ప్రకారం..పెద్దెముల్ మండలం పాషాపూర్ తండాకు చెందిన చౌహాన్ సంతోష్(24) ఈ నెల 11న 5.30 గంటల ప్రాంతంలో బస్వపూర్ సబ్‌స్టేషన్ సమీపంలో పల్సర్ బైక్ పై నుంచి పడి తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం తాండూరు జిల్లా ఆసుపత్రికి 108లో తరలించారు. పరిస్థితి విషమంగా ఉండంతో నగరంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ గురువారం మధ్యాహ్నం మృతి చెందినట్లు ఎస్ఐ చెప్పారు. మృతుడి తండ్రి రాములు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు తెలియజేశారు.

రెండు ఇసుక ట్రాక్టర్లు సీజ్

తాండూరు రూరల్, నవంబర్ 14: మండల పరిధిలోని గౌతాపూర్ చెక్‌పోస్టు సమీపంలో రెండు ట్రాక్టర్లలో ఇసుకను తరలిస్తుండగా పట్టుకున్నట్లు ఎస్సై విఠల్‌రెడ్డి తెలిపారు. ట్రాక్టర్లను స్టేషన్‌కు తరలించారు

రోడ్డుపై గుంతలను పూడ్చిన డాక్టర్

బంట్వారం, నవంబర్14 : రోడ్డుపై ప్రయాణం నరకంగా మారిందని స్థానికంగా పని చేస్తున్న వెటర్నరీ డాక్టర్ కుమారస్వామి తానే స్వయంగా జేసీబీ తెచ్చి గుంతలను పూడ్చించారు. ఈయన మండల కేంద్రంతో పాటు తొరుమామిడిలో పశువైద్యాధికారిగా సేవలందిస్తున్నారు. రోడ్డుపై ఉన్న గుంతలపై పలుమార్లు వివిధ నాయకులకు, అధికారులకు చెప్పినా స్పందించలేదు. దీంతో తానే స్వయంగా రోడ్డుపై ఉన్న గుంతలను పూడ్చేందుకు పూనుకున్నారు. దీంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి, పూర్తి స్థాయిలో మరమ్మతులు గానీ, నూతనంగా బీటీగాని వేసి రోడ్డు పనులు పూర్తి చేయాలని కోరుతున్నారు.

అభివృద్ధి పేరుతో పేదల భూములు లాక్కోవడం అన్యాయం

కొడంగల్, నవంబర్ 14: అభివృద్ధి పేరుతో పేదల వ్యవసాయ భూములను లాక్కోవడం అన్యాయమని సీపీఎం జిల్లా కార్యదర్శి ఆర్.మహిపాల్ తెలిపారు. గురువారం పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అభివృద్ధికి పేదల భూములే కావాలా, బడా నాయకుల వద్ద ఉన్న భూములు పనికి రావా అని ప్రశ్నించారు. మెడికల్ కళాశాల, ఫార్మా కంపెనీలు ఏర్పాటు చేస్తా మంటూ పేదల భూములపైనే ప్రభుత్వం దృష్టి కేంద్రీకరించిందని, వ్యవసాయానికి వాడుకలో ఉన్న భూములను లాక్కోని రైతులను నిరాశ్రయులను చేస్తున్నదని ఆరోపించారు. ఆరు గాలం కష్టపడి వ్యవసాయం చేయడమే రైతులకు తెలుసని, బలవంతంగా భూ సేకరణ చేపట్టి కంపెనీల్లో ఉద్యోగాలు ఇస్తామనడం చాలా విడ్డూరంగా ఉందన్నారు. కంపెనీలో ఇంట్లో ఒకరికి మాత్రమే ఉద్యోగ అవకాశం ఉంటుందని, తరువాత తరం వాళ్లు ఏ విధంగా బతకాలని ప్రశ్నించారు. రైతులకు ఇష్టం లేకుండా భూములు లాక్కొవాలనే ప్రభుత్వ నిర్ణయంపై తప్పుపట్టారు. ప్రభుత్వం తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని, ప్రభుత్వ భూముల్లో పరిశ్రమలు, కళాశాలలను ఏర్పాటు చేసి అభివృద్ధి చేయాలని కోరారు. కార్య క్రమంలో నాయకులు బస్సు చంద్రయ్య పాల్గొన్నారు

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం..

కులకచర్ల, నవంబర్ 14 : ఇప్పాయిపల్లి గ్రామానికి చెందిన ఎర్రం నర్సింహులు గుండెపోటుతో మృతి చెందడంతో గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ కురుంపల్లి నర్సింహులు మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అనురాధ బాల్‌రెడ్డి, వడ్డె చిన్న వెంకటయ్య, వెన్నచేడు పెంటయ్య, వెన్నచేడు చిన్న అం జయ్య, లింగయ్య, నర్సింహులు, ఎర్రం నర్సింహులు, పసుల మధు, ఎర్ర బోరింగ్ నర్సింహులు, అంజిలయ్య పాల్గొన్నారు.

సహకార వారోత్సవాలు

దోమ, నవంబర్ 14: సహకార సం ఘం వారోత్సవాల సందర్భంగా మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయ ఆవరణలో పీఏసీఎస్ చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సీఈవో యాదగిరి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గోపాల్ గౌడ్, యువ నాయకుడు మచ్చెందర్‌రెడ్డి, లక్ష్మీనారాయణగౌడ్, సిబ్బంది దస్తయ్య, శ్రీనివాస్, పాండు పాల్గొన్నారు.

యూటీఎఫ్ కమిటీ ఏకగ్రీవం

కొడంగల్, నవంబర్ 14: యూటీఎఫ్ వికారాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాములు ఆధ్వర్యంలో కొడంగల్ మండల కమిటీని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా భీంరెడ్డి, మండల అధ్యక్షుడిగా నర్సింగ్ (జడ్పీహెచ్ఎస్ రావులపల్లి), ఉపాధ్యక్షుడిగా రాజయ్య (యూపీఎస్, టేకల్‌కోడ్), మండల ప్రధాన కార్యదర్శిగా సీ. అశోక్‌కుమార్ (జడ్పీహెచ్ఎస్ రావులపల్లి), కోశాధికారిగా శ్రీని వాస్ (జెడ్పీహెచ్ఎస్ బాలికల, కొడంగల్), మహిళా అధ్యక్షురాలుగా కె. పల్లవి(యూపీ ఎస్ ఇందనూర్)లతో పాటు మండల కార్యదర్శులుగా వెంకటప్ప, రవి, రమేష్, శ్రీనివాస్, విజయ్‌కుమార్, నరేష్, జిల్లా ప్రధాన కార్యదర్శులుగా నర్సింహులు, కేసీ వెంకటేష్, రాజరత్నంను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు మత్తెప్ప, శివరాజ్, మల్లేశం, నర్సింహా, జగన్, ఆనంద్‌రావు, శ్యామలయ్య పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

LOST

★I, VENUGOPAL YANKARLA, S/o. Narsaiah, Rep. by his GPA Holder: Yankarla Padmavathi, W/o. S.J.Raju, R/o. Plot No. 3-18-165, Sri Krishna Sai Sadan, Flat No. 102, Pragathi Nagar, Ramanthapur, Hyderabad, T.S. I Lost My Original Plot Document No. 2466/2008, Dt: 10-03-2008, while travelling in Bus from Bandaravirala to Abdullapurmet in Aug, 2024. If anybody found, please Contact: 9949658606.
NT-Jella

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

బహిరంగ ప్రకటన

సాధారణ ప్రజలకు ఇందుమూలంగా తెలియజేయునదేమనగా, నా క్లయింట్ శ్రీమతి ఎ.ఉషా రాణి భర్త ఎ.ఉమా మహేశ్వర రావు, వయస్సు సుమారు 67 సంవత్సరాలు, వృత్తి: గృహిణి, నివాసం: ఫ్లాట్ నెం.136/137, ఫ్లాట్ నెం.301, న్యూ వాసవి నగర్, సాయిబాబా గుడి, కార్ఖాన, తిరుమలగిరి, తిరుమలగిరి, హైదరాబాద్-500015 వారు సుమారు 4, 5 నెలలకు ముందు సికింద్రాబాద్ నుండి ఎల్.బి.నగర్ వరకు మరియు అక్కడి నుండి ఇబ్రహీంపట్నంకు ఆటోలో వెళ్లారు మరియు ఆమె ఔటర్ రింగ్ రోడ్ వరకు తన డాక్యుమెంట్లు ఉన్నాయని గమనించారు, కాని ఇబ్రహీంపట్నం వద్ద దిగినప్పుడు ఆమె రంగారెడ్డి జిల్లా, మొయినాబాద్ మండలం, మేడిపల్లి గ్రామం మరియు జిపి వద్ద గల సర్వే నెం.లు.260/LU, 261/LU, 259 మరియు 256, సెక్టార్ 'A'లో ప్రగతి గ్రీన్ హైట్స్‌లోవ్యవసాయ ఫామ్ ల్యాండ్ నెం.A-406 ఆస్తికి సంబంధించి నెం.2800 ఆఫ్ 2008 కలిగిన ఒరిజినల్ రిజిస్టర్డ్ డాక్యుమెంట్ గల కవర్ పోగొట్టుకున్నారని గమనించారు. ఆమె ఎంత వెతికిననూ సదరు డాక్యుమెంట్లు దొరకలేవు.
అందువల్ల ఎవరికైనా సదరు డాక్యుమెంట్ దొరికినచో దిగువ సంతకందారుకు తిరిగి అప్పగించగలరని సాధారణ ప్రజలకు ఇందుమూలంగా తెలియజేయడమైనది మరియు పోయిన సదరు డాక్యుమెంట్‌ను ఆసరాగా చేసుకొని, సదరు ఒరిజినల్ డాక్యుమెంట్ చూపిస్తూ ఎవరేని పైన తెలిపిన ఆస్తికి సంబంధించి ఏవిధమైన అమ్మకం లావాదేవీ కుదుర్చుకోరాదని తెలియజేయడమైనది. ఏదేని ఒప్పందం కుదుర్చుకున్న మరియు ఏదేని బయానా స్వీకరించినా సదరు వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడును. ఇందునిమిత్తమే ఈ బహిరంగ ప్రకటన జారీ చేయడమైనది.
బి.భూషన్ గుప్తా, అడ్వకేట్,
ఫ్లాట్ నెం.3, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్ కాంప్లెక్స్,
బి.ఎన్.రెడ్డి నగర్, హైదరాబాద్-500070,
మొబైల్ నెం.9959316146